ప్రజారోగ్య విభాగం రద్దును విరమించుకోవాలి

ఖమ్మం సిటీ, జూలై 2: తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్యం విభాగాన్ని రద్దు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని, ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా వైద్య, ప్రజారోగ్యశాఖల ఉద్యోగుల జేఏసీ నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని తెలంగాణ డాక్టర్స్ అసోసియేషన్ భవనంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 142 జీవోను దొడ్డిదారిన అమలు చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ కారణంగా మానవ వనరులు తగ్గిపోయి ప్రజారోగ్యం కుంటుపడుతుందని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అందకుండా పోతాయని తెలిపారు. ఆరోగ్య విభాగాన్ని కార్పొరేట్లకు అప్పగించే యోచనలో సర్కారు ఉందని, ఈ చర్యలను వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యోగ సంఘాలతో సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తాము ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బాబూ రత్నాకర్, డాక్టర్ సైదులు, ఉపాధ్యక్షులు డాక్టర్ బాలు, టీఎన్జీవోస్ నాయకులు జెడ్ఎస్ జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్, సీహెచ్ వెంకటరమణ, జాబిశెట్టి శ్రీనివాసరావు, రంగదామ, సుధాకర్, హరీష్, ఇమామ్, వేణుగోపాల్, ఏడుకొండలు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలు నివారించాలి : బీఆర్ఎస్

ఎర్రుపాలెం, జూలై 2: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించి రైతు ఆత్మహత్యలను నివారించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు డిమాండ్ చేశారు. ఎర్రుపాలెంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చింతకాని మండలం ప్రొద్దుటూరుకు చెందిన రైతు బోజడ్ల ప్రభాకర్ రెవెన్యూ సమస్యతో బాధపడుతూ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో కూడా రెవెన్యూ సమస్యలు పెద్ద ఎత్తున పేరుకుపోయి ఉన్నాయన్నారు. వాటిని కూడా అధికారులు పరిష్కరించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు లేవని గుర్తుచేశారు.

నిత్యావసరాలు అందజేత

ఖమ్మం రూరల్, జూలై 2: మండలంలోని కరుణగిరిలో గల జ్యోతి నివాస్ దివ్యాంగ విద్యార్థులకు ఖమ్మం నగరానికి చెందిన స్థంబాద్రి సేవా సమితి సభ్యులు మంగళవారం నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో తూములూరి లక్ష్మీనర్సింహరావు, దేవరశెట్టి రామారావు, మోతుకూరి భద్రయ్య, కోటేశ్వరరావు, వంకాయల వెంకటరమణ, ముకుంద ట్రస్టు చైర్మన్ సీహెచ్ రాజ్యలక్ష్మి, ఆశ్రమం నిర్వాహకులు సిస్టర్ సోఫియా, శిరోమణి పాల్గొన్నారు.

'రైతు భరోసా'పై సమావేశం

మధిర రూరల్, జూలై 2: రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను తీసుకునేందుకు మండలంలోని సిద్దినేనిగూడెం, ఖమ్మంపాడు సొసైటీ కార్యాలయాల్లో వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు రైతులతో రైతు భరోసాపై పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం రైతుల నుంచి అభిప్రాయాలను, సలహాలను తీసుకున్నారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

ముదిగొండ, జూలై 2: పాఠశాల సమీపంలో కరెంటు స్తంభాన్ని ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పెద్దమండవ శివారు మున్నేరు నుంచి కొందరు అక్రమార్కులు నిత్యం అక్రమ ఇసుక తరలిస్తూ ఉంటారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మితిమీరిన వేగంతో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్.. గ్రామంలోని హైస్కూల్ వద్దకు రాగానే అదుపు తప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం మధ్యకు విరిగి వైర్లు తెగి కింద పడ్డాయి. ఆ సమయంలో పాఠశాలలో విద్యార్థులు, రోడ్డుపై జనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

BEFORE THE HONOURABLE ADJUDICATING OFFICER: TELANGANA REAL ESTATE REGULATORY AUTHORITY : HYDERABAD
Complaint No. 3/2024/TSRERA
BETWEEN:
1.Gugulothu Ramchander S/o Bikku, aged 51 years, occ:Employee, R/o F-76, A-colony, KTPS, Palvancha, Bhadradri-Kothagudem District. 2.Gugulothu Laxmi W/o G.Ramchander, aged 43 years, occ:Household, R/o F-76, A-colony, KTPS, Palvancha, Bhadradri KothagudemDistrict. ..Complainants.
AND
M/s.GRR Realties, Khammam, Regd. office at H.No.11-3-111/2, Nehrunagar, Khammam, rep.by its Managing partner Gurram Prakash S/o Ramarao, aged 49 years, occ:Business, R/o Flat No.302,4th floor Chandra Heights, VDO's Colony, Khammam -507002. TG ..Respondent.
To
M/s.GRR Realties, Khammam, Regd. office at H.No.11-3-111/2, Nehrunagar, Khammam, rep.by its Managing partner Gurram Prakash S/o Ramarao, aged 49 years, occ:Business, R/o Flat No.302,4th floor Chandra Heights, VDO's Colony, Khammam -507002. TG. ..Respondent.
Please take notice that the above named Complainant filed the above case against you for compensation a sum of **Rs.45,56,000/-** before the Adjudicating Officer. The above case is posted to **19.7.2024** for your appearance either in person or through your counsel at 11.30A.M. before the Adjudicating officer i.e., Adjudicating Officer, Telangana Real Estate Regulatory Authority, DTCP Building, Ground floor, 640, AC Guards, Masab Tank, Opp:PTI Building, Hyderabad. Failing which the matter will be decided in your absence.
//BY ORDER OF THE ADJUDICATING OFFICER//
Y.SATYANARAYANA, Advocate
Office at : Flat No. 504, JSR Hyland, Near Netaji Park, Road No.16, Manikonda, Alkapur Township, Hyderabad - 500089. Cell : 9441142956

BEFORE THE HONOURABLE ADJUDICATING OFFICER: TELANGANA REAL ESTATE REGULATORY AUTHORITY : HYDERABAD
Complaint No. 2/2024/TSRERA
BETWEEN:
Y.Eswar Rao S/o late Subba rao, aged : 57 years, Occ : Employee in Singareni Colleries R/o.H.No.C-316, near CER Club, Rudrampur, Kothagudem, Bhadradri Kothagudem District. ..Complainants.
AND
M/s.GRR Realties, Khammam, Regd. office at H.No.11-3-111/2, Nehrunagar, Khammam, rep.by its Managing partner Gurram Prakash S/o Ramarao, aged 49 years, occ:Business, R/o Flat No.302,4th floor Chandra Heights, VDO's Colony, Khammam -507002. TG ..Respondent.
To
M/s.GRR Realties, Khammam, Regd. office at H.No.11-3-111/2, Nehrunagar, Khammam, rep.by its Managing partner Gurram Prakash S/o Ramarao, aged 49 years, occ:Business, R/o Flat No.302,4th floor Chandra Heights, VDO's Colony, Khammam -507002. TG ..Respondent.
Please take notice that the above named Complainant filed the above case against you for compensation a sum of Rs.50,00,000/- before the Adjudicating Officer. The above case is posted to 19.7.2024 for your appearance either in person or through your counsel at 11.30A.M. before the Adjudicating officer i.e., Adjudicating Officer, Telangana Real Estate Regulatory Authority, DTCP Building, Ground floor, 640, AC Guards, Masab Tank, Opp:PTI Building, Hyderabad. Failing which the matter will be decided in your absence.
//BY ORDER OF THE ADJUDICATING OFFICER//
Y.SATYANARAYANA, Advocate
Office at : Flat No. 504, JSR Hyland, Near Netaji Park, Road No.16, Manikonda, Alkapur Township, Hyderabad - 500089. Cell : 9441142956

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

PASSPORT LOST
I, GURRAM VENKATESWARLU, S/o.Gurram Nagaiah, R/o. H.No. 3-1-43/2, Old Paloncha, Paloncha Town and Mandal, Bhadradri Kothagudem Dist, I have lost my original passport (No: B2578812) while I, coming to Xerox center for xerox copying near NTR Statue, Paloncha Town.Those who found it please inform to below Number.
Cell:9948619070

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మున్నేరు నీటిని పాలేరు మళ్లించేందుకు రూ.100 కోట్లతో లింక్ కెనాల్

రైతుల పంట రుణాలను మాఫీ చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, జూలై 2: సీతారామ ప్రాజెక్టును మరో ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గోదావరి జలాల నిల్వకు ఎక్కడా రిజర్వాయర్ లేని కారణంగా 10 నుంచి 12 టీఎంసీల నిల్వ సామర్థ్యం గల ఒక పెద్ద రిజర్వాయర్‌ను నిర్మిస్తామని అన్నారు. మున్నేరు నీరు వృథా కాకుండా పాలేరుకు రూ.100 కోట్లతో ఒక లింక్ కెనాల్‌ను నిర్మిస్తామని, శాశ్వతంగా సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు ఒకటో, రెండో లిఫ్టుల ట్రయల్ రన్ కూడా పూర్తయినందున వచ్చే ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాటిని ప్రారంభిస్తారని తెలిపారు. మున్నేరు నుంచి ఏటా 35 నుంచి 40 టీఎంసీల నీరు వృథాగా పోతున్నందున 9 కి.మీ. గ్రావిటీ కాలువతో వాటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించేలా అంచానాలు తయారు చేశామని తెలిపారు. వాటికి త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఎస్ఆర్ఎస్‌పీ కాలువల నిర్మాణాలు, రైతులకు అందాల్సిన పరిహారం విషయాలపై అధికారులతో చర్చిస్తామన్నారు. రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని, వారికి అందాల్సిన ఫలాలను అందిస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పనుల్లో వేగం పెరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే, తమ ప్రభుత్వం టీజీపీఎస్‌సీ ద్వారా ఇప్పటికే 11,062 ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాఖల వారీగా మంత్రి సమీక్ష

అధికారులు తమ పనులను శ్రద్ధతోనూ, నాణ్యతతోనూ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. అయినప్పటికీ అధికారులు అశ్రద్ధగా ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు, వాటి పురోగతి, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజల నుంచి వచ్చే అర్జీలు వంటి అంశాలపై తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

సీతారామ కాలువల పనుల పరిశీలన..

కూసుమంచి మండలం పోచారంలో సీతారామ ప్రాజెక్టు కాలువ టన్నెల్ చివరి ప్రాంతాన్ని మంత్రి పొంగులేటి పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'సీతారామ'కు అనుసంధానంగా.. పెద్ద రిజర్వాయర్ నిర్మాణం

ఆర్అండ్‌బీ, పీఆర్ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

విద్యార్థులను వేధిస్తున్న పాఠశాల యాజమాన్యం

డీఈవో సోమశేఖరశర్మకు వినతిపత్రం అందిస్తున్న బాధితులు

మామిళ్లగూడెం, జూలై 2: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వేధిస్తున్నాయని, వారికి నిబంధనల ప్రకారంగా అందించాల్సిన కనీస వసతులను కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మంగళవారం పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ డీడీ కస్తాల సత్యనారాయణ, డీఈవో సోమశేఖర్‌శర్మను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో సీటు సాధించిన విద్యార్థులు రోజు రోజుకు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న సమయంలో పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. బెస్ట్ అవైలబుల్ పథకంలో ఎంపికైన విద్యార్థులకు పథకం అమలుచేస్తున్న పాఠశాల యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం 1 నుంచి 5వ తరగతి వరకు ఉచిత విద్య, బుక్స్ పంపిణీ, యూనిఫాం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఇదే విద్యార్థులకు ఉచిత ఆహారం, వసతి కల్పించాల్సి ఉందన్నారు. కానీ పాఠశాలల యాజమాన్యం మాత్రం పిల్లలు పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ పిల్లలని మనోభావాలు దెబ్బతినేలాగా అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించి చదువుకుంటున్న వారిపట్ల ఒక తీరుగా, బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల పట్ల మరో రకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ స్కూల్‌లో సైతం చదువుకోలేని పిల్లలనీ తమ స్కూల్లో వేస్తున్నారని నిందిస్తూ పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఇనపనూరి విజయ్, కరుణాకర్, వడ్లకొండ వెంకన్న, మేడం సురేశ్, గుడిబండ్ల ప్రతాప్, కష్టం తిరుపతిరావు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది

రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

సత్తుపల్లిటౌన్, జూలై 2 : రాష్ట్రం ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా సహకరిస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గంగారం రైతువేదిక వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని రైతుల సలహాలు, సూచనలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. రైతుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నేడు వన మహోత్సవం

సత్తుపల్లిటౌన్, జూలై 2 : రాష్ట్ర ప్రభుత్వం, ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని జీవీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యఅతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ప్రజాకవి జయరాజు హాజరవుతారన్నారు. సింగరేణి, మున్సిపల్, అటవీ శాఖ అధికారులు పాల్గొంటున్నారని, ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

సత్తుపల్లి, జూలై 2 : వానకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సోకకుండా ఆశావర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం మండలంలోని గంగారం పీహెచ్‌సీలో జరిగిన ఆశావర్కర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సీజన్‌లో ప్రజలకు మలేరియా, డెంగీ రాకుండా ప్రతి ఇంటికీ అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే మండలంలో కాకర్లపల్లి, బొగ్గుపాడు, రుద్రాక్షపల్లి గ్రామాల్లో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని, పూర్తిస్థాయిలో వైద్యసిబ్బంది వారికి అండగా ఉండి సమస్యను నివారించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎస్ నరసింహారావు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

'రైతుభరోసా'పై అభిప్రాయాల సేకరణ

ఎర్రుపాలెం, జూలై 2: 'రైతు భరోసా'పై సలహాలు, సూచనల కోసం మండలంలోని ఎర్రుపాలెం, రాజుపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆ పథకంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులను సూచనలు కోరగా.. వారు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. అధికారులు వాటిని నమోదు చేసుకున్నారు. సొసైటీ చైర్మన్లు, అధికారులు మూల్పూరి శ్రీనివాసరావు, వెన్నపూస కృష్ణారెడ్డి, మాలోతు వాల్యా నాయక్, విజయభాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, ఏసుబాబు, జిష్ణు, ధాత్రి, శ్రీనివాసరావు, సామేలు, మస్తాన్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న తాళ్లూరి కృష్ణ

ఖమ్మం సిటీ, జూలై 2 : ఖమ్మం అర్బన్ మండలం, వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు నీరు, కరెంట్ వసతులు కల్పించమని హైకోర్టు ఆదేశించినప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ప్రజలు కలెక్టర్‌ను కలిసి సమస్యను తెలియజేయాలని చూస్తే పోలీసులు అనుమతించడం లేదన్నారు. జిల్లా మంత్రులు, కొత్తగా వచ్చిన కలెక్టర్ జోక్యం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు. సమావేశంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు మంకిడి లింగరాజు, షేక్ అక్తర్, ఉన్నీసాబేగం, దంతోజు సంధ్య పాల్గొన్నారు.

మహిళపై భర్త తరపు బంధువుల దాడి

మధిర రూరల్, జూలై 2: ఓ మహిళపై భర్త తరపు బంధువులు దాడి చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తోటపల్లి సుజాతకు బోనకల్లు మండలం కలకోట గ్రామానికి చెందిన వ్యక్తితో కొంతకాలం క్రితం వివాహమైంది. మనస్పర్థలతో భార్యాభర్తలు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సుజాత భర్త జార్జి పది రోజుల క్రితం తల్లాడ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సోమవారం దిశదిన కార్యానికి భార్య ఇల్లు అయిన కలకోటకు సుజాత వెళ్లింది. భర్త తరపు బంధువులు ఆమెతో గొడవ పెట్టుకుని అక్కడి నుంచి పంపించారు. దీంతో స్వగ్రామమైన సిరిపురంలో తన భర్త కర్మకాండలను సోమవారం వైరా నది ఒడ్డున నిర్వహిస్తోంది. ఈ క్రమంలో భర్త తరపు బంధువులు వచ్చి సుజాతపైనా, ఆమె తండ్రి గొడ్ల మల్లయ్యపైనా దాడి చేశారు. తీవ్ర గాయాల పాలైన సుజాతను, ఆమె తన తండ్రిని స్థానికులు మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా రాజశేఖర్

ఖమ్మం సిటీ, జూలై 2 : తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధిలోని ఖమ్మం జిల్లా ఆసుపత్రుల ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ కేసగాని రాజశేఖర్ నియమితులయ్యారు. మంగళవారం తెలంగాణ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జే అజయ్‌కుమార్ ఉత్తర్వులను జారీచేశారు. రాజశేఖర్‌కు తక్షణమే బాధ్యతలు అప్పగించాలని ప్రస్తుత సూపరింటెండెంట్ డాక్టర్ బీ వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఏమాత్రం అలసత్వం వహించినా, కొర్రీలు పెట్టినా తీవ్రంగా పరిగణిస్తామంటూ ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం. నేడు కలెక్టరేట్‌లో డాక్టర్ రాజశేఖర్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. గతేడాది ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా ఉత్తర్వులు వచ్చినప్పటికీ డాక్టర్ బీ వెంకటేశ్వర్లు బాధ్యతలు అప్పగించేందుకు నిరాకరించారు. కమిషనరేట్‌లో తనకున్న పరిచయాలను ఉపయోగించుకుని అదే పదవిలో కొనసాగుతూ వచ్చారు. దీంతో డాక్టర్ రాజశేఖర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏడాది తర్వాత ఆయనకు న్యాయస్థానం అనుకూలంగా తీర్పునివ్వడంతో తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఏదులాపురం చెరువును పరిశీలించిన అధికారులు

మట్టి మాఫియా, భూకబ్జాలపై ఆరా

చెరువును పరిశీలిస్తున్న అధికారులు

ఖమ్మం రూరల్, జూలై 2: మండలంలోని ఏదులాపురం గ్రామ పరిధిలోని చెరువును ఇరిగేషన్, మిషన్ భగీరథ డీఈలు మన్మథరావు, మురళీకృష్ణ బుధవారం పరిశీలించారు. 'చెరువు విస్తీర్ణం గతంలో ఎంత ఉంది? ప్రస్తుత ఎంత ఉంది?' అనే విషయంపై ఆరా తీశారు. చెరువుకు నలువైపులా ఉన్న వెంచర్లు, ఆక్రమిత భూములను పరిశీలించారు. కొద్ది రోజుల్లోనే రెవెన్యూ రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను గుర్తించి చెరువుకు హద్దులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కొద్ది రోజుల క్రితం చెరువులోంచి అక్రమంగా మట్టిని తరలించి రియల్ ఎస్టేట్ వెంచర్లకు తీసుకపోయిన వారిపై ఆరా తీశారు. రేగడి పేరుతో భారీగా గుంతలు తీసి మొరం మట్టిని సైతం తోలినట్లు గుర్తించారు. అయితే, కొద్దిరోజుల నుంచి ఏదులాపురం చెరువు ఆక్రమణలు, మట్టి మాఫియాపై గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు.. అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు.. చెరువు ఆక్రమణలపై దృష్టి పెట్టారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు కొనసాగించాలి

కొణిజర్ల, జూలై 2 : భూపోరాటంలో నేలకొరిగిన దొడ్డి కొమరయ్య ఆశయాలు కొనసాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం పిలుపునిచ్చారు. మంగళవారం రామనర్సయ్యనగర్‌లో 4న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించే దొడ్డి కొరమయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

కారేపల్లి, జూలై 2 : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఖమ్మంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పేరుపల్లిలో జరిగిన సదస్సులో మండల కార్యదర్శి వై.ప్రకాశ్ మాట్లాడారు.

'24వ సాధారణ సమావేశం'

వైరాటౌన్, జూలై 2 : మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన మంగళవారం 24వ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు వార్డులో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఎమ్మెల్యే నిధుల నుంచి చైర్‌పర్సన్ 20 వార్డుల్లో అభివృద్ధి పనుల నిమిత్తం నిధులను మంజూరు కోసం తీర్మానించి ప్రతిపాదనలు పంపారు. ప్రవేశపెట్టిన ఏజెండా అంశాలు, కౌన్సిల్ సభ్యులు ఆమోదించి తీర్మానించారు. సమావేశంలో వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతరాములు, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ చింతా వేణు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగు చేసే రైతులకే 'రైతు భరోసా' ఇవ్వాలి

వేంసూరు, జూలై 2: పంటలను సాగుచేసే రైతులకే రైతు భరోసా అందించాలని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మండలంలోని లచ్చన్నగూడెం, కందుకూరు, భరణిపాడు సొసైటీల్లో రైతుభరోసా అమలుపై అభిప్రాయ సేకరణకు మహాజన సభలు నిర్వహించారు. రైతుల అభిప్రాయాల నమోదు చేసుకొని ప్రతి రోజు ఆన్‌లైన్ చేస్తున్నట్లు సత్తుపల్లి ఏడీఏ యు.నరసింహారావు తెలిపారు.

సత్తుపల్లిటౌన్, జూలై 2: రాష్ట్రంలో పంటసాగు చేసుకునే సన్న, చిన్నకారు రైతులందరికీ రైతు భరోసా కల్పించాలని, ధాన్యానికి సన్న, దొడ్డు తేడా లేకుండా రూ.500 బోనస్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొత్తూరు రైతువేదికలో జరిగిన మహాజన రైతు సభలో రైతులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం రూ.2లక్షలు రుణమాఫీ చేసి కొర్రీలు లేకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

మధిర, జూలై 2: మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను మంగళవారం హెచ్ఎం తోట నర్సింహారావు, ఉపాధ్యాయలను సన్మానించారు. బదలీపై వెళ్తున్